గత డిసెంబరు మాసములో హైదరాబాదులో జరిగిన కాన్‌ఫరెన్సులో పంచాయితీరాజ్య శాఖ మాత్యులు గౌ. శ్రీ లుకలాపు లక్ష్మణదాసు గారు చేసిన వాగ్దానమునను ప్రభుత్వ ఉత్తర్వుల రూపంలో అందచేయవలసినదిగాకూడా అభ్యర్థించారు.

వి. డి. ఆర్. మనోహర్, ప్రెసిడెంటు ఆం. ప్ర. పం. రా. మి. ఉద్యోగులసంఘం మంగళగిరి.

కరెంటు వినియోగదారుని కోరిక

ఆర్యా, గృహావసరయోగమునకు వినియోగించుకునే విద్యుత్ అదిలో తమ గృహమునకు అనుమతించబడిన లోడ్‌కు మించి అధికంగా వాడుతున్నప్పుడు అట్టి అదనపు లోడ్‌కు ఒక నెలలోగా స్థానిక విద్యుత్ అధికార్లనుండి అనుమతి పొందవలసి యుంటుందని విద్యుత్ సంస్థ ఒక ప్రకటనలోతెలియచేసింది.(19.12.76 తేదీ ఆంధ్రపత్రిక). అందుకు సంబంధించిన దరఖాస్తు ఫారములు స్థానిక సెక్షన్ కార్యాలయములో ఉచితంగా అభిస్తాయని కూడా ఆ ప్రకటనలో ఉంది. కాని అవి ఉచితంగా అభించలేదు. ఒక రూపాయి ఖరీదుకు కొనవలసి వచ్చింది.

నేను రోగడ సుమారు 20 సం. ల పూర్వము 1240 యూనిట్ల విద్యుత్ వాడకము అనుమతి పొందియున్నాను. (సర్వీసు నెంబరు 341). ఇప్పుడు వాడుకలో యున్నకొంది అదనపు యూనిట్లకూ, ఇక ముందు అమర్చుకోదలచిన లైట్లు వగైరాలకు కూడా కలుపుకొని అదనము 720 యూనిట్లకు (మొత్తం 1960 యూనిట్లు.) సరాసరిలో దరఖాస్తు చేసియున్నాను. 1960 యూనిట్లకు సరిపడ రు. 60 లు డిపాజిట్ చీస్ అకౌంటెంటు వారి కార్యాలయంలో డిపాజిట్ క్రింద యున్నది. కాగా ఇప్పుడు స్థానిక జూనియర్ ఇంజనీర్ యొద్దనుంచి నా దరఖాస్తు స్వీకరించటానికి రు. 20లు రుసుము కట్టవలసినదని తాఖీదు వచ్చింది. రోగడ కొంత విద్యుత్‌కు అనుమతిపొందియున్నప్పుడు, ఈ రుసుము వసూలుతంగా తోచకమానదు. ఇటువంటి చిన్న విషయాలకు అసలు ఫీజు అనవసరము. చీటికి మాటికి విద్యుత్ రేట్లు పెంచుట, ప్రతి చిన్న దరఖాస్తుకు అధిక ఫీజులు వసూలు చేయుట విద్యుత్ వాడకమునకు దోహదం చేయును. ఈ విషయాన్ని ప్రభుత్వము వారు సానుభూతితో పరిశీలించగల కోరిక.

ము. సీతారామాంజనేయులు, శ్రీరామపురము, భీమవరం (ప. గో.)

బస్సుల వేళలను మార్చాలి

ఆర్యా, మహబూబ్‌నగర్ జిల్లా ఆర్. టి. సి. బస్సుల వేళలు చాలా చిత్రంగా ఉన్నవి. మహబూబ్‌నగర్ నుండి తాండూరు రూట్ బస్సులు ఉదయం ఫస్ట్ బస్ మహబూబ్ నగరు నుండి తాండూర్ 5.30 వి. లకు, సెకండ్ బస్ సదాశివపేట్ ఎక్స్‌ప్రెస్. ఆ తర్వాత మూడవబస్ మహబూబ్‌నగర్ నుండి తాండూర్ వయా మద్వాల్ ద్వారా నాల్గవ బస్ గౌరారుద్వారా తాండూర్ చేరుతుంది. సదాశివపేట్ ఎక్స్‌ప్రెస్ బస్ అయిందా, సెకండ్ బస్ అన్నా సరి అయిన వేళకు రాదు. ఇక ఉద్యోగానికి వెళ్లేవారి యిబ్బంది ఆ భగవంతుడికే తెలుసు. కొస్గి, కొడంగల్ వయా మద్వాల్ ద్వారా వెళ్లే 40 పై. అదనంగా చార్జి. అధికము యిబ్బంది. ఇటు 40 పై. వుధా. అందుకే మహబూబ్‌నగర్ నుండి మద్వాల్ ద్వారా వెళ్లే బస్సుకు క్యాన్సిల్ అయినా చేయాలి, లేదపోతే ఎక్స్‌ప్రెస్ గానైనా మార్చాలి.

ఆర్. నరసింహారావు, కొస్గి, 509339 కొడంగల్, తాలూకా (మ. వ)

ఆశాభంగం

ఆర్యా, ప్రస్తుతము జరుగుచున్న లోక్ సభ ఎన్నికలకు (కొత్తగా ఓటర్లు చేర్చుకొనుటకు ప్రభుత్వమువారు 5.2.77న ఆఖరు తేదీగా నిర్ణయించింది. దాపట్ల నియోజక వర్గములోని దేవరూడి గ్రామంలో నివసిస్తున్న నేను 5.2.77న అనేక వ్యయప్రయాసలకు ఓర్చి బాపట్ల సబ్‌రిజిస్ట్రారు వద్ద రుసుము చెల్లించి ధరఖాస్తు సారము. పూర్తిచేసి ఈ నియోజక వర్గపు ఎన్నికల అధికారియైన ఆర్.డి.ఓ. లేనారికి ప్రత్యేక దూత ద్వారా పంపుకొని యుంటిని. కాని ఈ రోజు దేవరూడి గ్రామములోఎన్నికల అధికారి వివారంగా నన్ను ఒక్కరి ఓటర్లు లేదు, విచారణ లేదని తెలియారు. ఓటు నేను గుండెలో గుచ్చుకున్న బాణం తీసివేశాను. ఒక్కసారి భయంగా నన్ను చూసి ఒ మనిషిలాడు. ప్రాణాలు విడిచాడు.

జాగ్రత్తగా తంతులు విలువ కృత్రిమాల్ నిర్మాణం ఎంతతి ముప్పు పడకుండు తప్పుపరియ్యాం తమపాం శయానం నమస్కృత్య భక్తేమ్మి భుపం ఎణ్ణ: 53

అదివేనై వేట తమరుమలో లొందరపాటున నేను విడిచిన వాడికోల గుండెలో నాటి మనిషిమరాడు నీటిలోంచి తుళ్లిగట్టున పడిపోయాడు. బురద నీటిలో రక్తమంతో తడిసి నిట్టూర్పులు విడుస్తూ రుంజుకుంటూ గబ్బునడి మరణబాధ అనుభవిస్తూన్న ఆ వేధ. బాలుణ్ణి చూసి నేనెంత వింతించానో దైవానికెరుక.

ఇది 63వ సర్గ

(సశేషం)

లేఖలు

టీచర్, విద్యార్థి దామాషా పెంపు రద్దుపై విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 20 : ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తిని 1:25నుంచి 1:30కి పెంచడంవల్ల గుంటూరు జిల్లాలోని ఎంబుడెడ్ ఎలిమెంటరీ స్కూళ్లకు చెంది న 3వందల ఉపాధ్యాయులు అదనంగానికి మిగులు వున్నట్లు వెల్లడయినదని, 1976 జనవరి నుంచి పీరిపిరిగ్రహణాలు తిరిగి వారి నుంచి సమాలుచేసే సమయం ఏర్పడిందని లు ఉపాధ్యాయులకు భయం కలిగివున్నదని శాసనమండలి సభ్యుడు శ్రీ ఎం. జె. మాణిక్యరావు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసమాన్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇలా హెచ్చుగా వున్న ఉపాధ్యాయులను తీసివేసేయవద్దని జిల్లా విద్యాశాఖాధికారికి ఉత్తర్వులివ్వవలసిందిగా స్కూలు విద్యా డైరెక్టర్‌కు, ప్రభుత్వానికీవారువిజ్ఞప్తిచేశారు.

ఉపాధ్యాయులు, విద్యాప్రమాణాల శ్రేయస్సు దృష్ట్యా దామాషా పెంపుఉత్తర్వులను ఉపసంహరించవలసిందని వారు ప్రభుత్వాన్ని కోరారు.

పరుణునికి కొత్త ఉపగ్రహం: భారతీయ శాస్త్రజ్ఞుల వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 20 : వరుణగ్రహానికి సంబంధించి ఇంతవరకు తెలియని ఉపగ్రహాన్ని బెంగుళూరులోని భారతీయ ఖగోళ భౌతిక శాస్త్ర సంస్థకు చెందిన ఇద్దరు శాస్త్రవేత్తలు కనుగొన్నారని సంస్థ నిన్న ప్రకటించింది.

ఈ సంస్థ కనలూర్ పరిశోధనాలయంలో డాక్టర్ జె. సి. భట్టాచార్య, డాక్టర్ ఎస్. కుప్పుస్వామి ఈ కొత్త ఉపగ్రహాన్ని కనుగొన్నారు.

ఈ కొత్త ఉపగ్రహం వ్యాసం 30 కిలోమీటర్లని, ఇది వరుణగ్రహానికి అత్యంత సన్నిహితంగా వున్నదని సంస్థ సమాచారాన్ని పంపిన ఒక తంతిలో పేర్కొన్నది.

వరుణ గ్రహానికి శనివరకే అయిదు ఉపగ్రహాలు కనుగొనబడ్డాయి. వాటి పేర్లు ఇవి : టిటానియా, ఒబెరాన్, ఏరియల్, అంబ్రెయిల్, మిరాండా. ఈ ఆరూది 1948 ఫిబ్రవరి 16న లేదీన అమెరికన్ ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ కూపియర్‌చేత కనుగొనబడింది.

ఖగోళ కత్తగా 14 గొనబడినదానికి పేరుపెట్టడం జరగలేదు. దీని పరిభ్రమణ కాలం పదిగంటలు.

ఇది శనిగ్రహపు దిగువదిగ్వలయాలకు సమీపంగా అంతతక్కువ దూరంలో వున్నదని, వరుణ గ్రహంచేత ఆచ్ఛాదింపబడుచుండినప్పుడు ఒక నక్షత్రం కాంతి, ఆ అచ్ఛాదన జరుగుటం దూరుకున్నవేళకు ముందుగానే అదృశ్యమైనట్లుగా కనబడడంవల్ల ఈ కొత్త ఉపగ్రహం ఉనికిని శాస్త్రవేత్తలు కనుగొనగలిగారు.

సూర్యునికి దూరం దృష్ట్యా చూస్తే వరుణగ్రహం ఏడవ ప్రధాన గ్రహం. ఇది భూమికన్న 3.72 రెట్లు పెద్దది.

63 వ సర్గ

బ్రహ్మహత్యాపాతం పాపం
హృదయాదుడ నీయతాం
సద్విజాతి రయం రాజన్ !
హా భూత్వే మమసోదరా 50
రాజా ! బ్రహ్మహత్య చేసినందువల్ల పాపం మన్నుందని మనుమలో బాధపడకు. నేను బ్రాహ్మణజాతివాడనుకాను. నీవు మనోవ్యధ కలుగక పోవుగాక !
భూద్రాయా మమ్మివైశ్య
జాతో జనదాధిప !
కోసటికి భూద్రదాంతయందు పుట్టిన వాడను. నేను. కనుక నా మరణంవల్ల బ్రహ్మహత్య కృతమైన పాపంకాదు. నీ వింతత్వంగా యీ బాణం తీసివేస్తావా నంత త్వరగా ఈ బాధనుంచి విముక్తుడ నౌతాను.

ఇదీ ఏడవ కృష్ణార్జునుల

అయోధ్యా కాండ

యామిజోల పద్మనాభస్వామి

పమూర్ణలో నిష్టమైన
వేనమాన్య భూతలే
తత్యాన్యమ్మ మాచన్
తం బాణమహ ముద్గతమ్
సమాముద్రీక్ష్య సంత్రస్తో
బహా ప్రాణాన్‌తపోధనః 52

అలా అన్నాడు. ఒక్కొక్క అక్షరం మంచి బాలుడని నోట అలికిన్నం పీడ వచ్చింది. క్రమంగా రాళ్ళు చేతులూ కదలకుండా అయిపోయాయి. నరపీడ శరీరం అంతా వణుకుతూ ఉంది. అలాగే మిన్నులాగా నుంచి పోతూంది. ఇది తప్పదని ఆదాధ చూడలేక

51

పోయాడు. ఆ సమయంలో ఆ పాపి బాలుడిని చూసి నేనెంత వింతించానో దైవానికెరుక.

ఇది 63వ సర్గ

(సశేషం)

ఇన్‌స్పెక్టర్ విక్రమ్



సుబ్బారావ్, రాజమండ్రి

దినఫలం

21 3 1977 సోమవారం.

శు. సం. 1898 ఫాల్గున మాసం 30

★ మేషం : వ్యతిరేకమైన సమాచారం అందుతుంది. ఉద్యోగంలో కాస్త జాగ్రత్త పెరుగుతుంది.

★ వృషభం : వ్యాపారంలో ఆదాయంబాగుంటుంది. సామాజిక వ్యవహారాలు లాభిస్తాయి.

• మిథునం : మీకంటే పెద్దవారుమీదా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

★ కర్కాటకం : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. కాలమిస్తే డబ్బు అందుగలదు.

• సింహం : మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి.. సామాజిక వ్యవహారాల్లోనష్టం రాగలదు.

కన్య : భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

• తుల : సాటివారితో వాదప్రతివాదాలు తగవు. వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది.

వృశ్చికం : శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు. విద్యార్థి కాలక్షేపంలో పాల్గొంటారు.

• ధనుస్సు : మీ కార్యక్రమాలు అడాపుడిగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు.

• మకరం : సంతోషకరమైన వార్తలను వింటారు. సామాజిక వ్యవహారాలు లాభిస్తాయి

కుంభం : విద్యా వైజ్ఞానికరంగాలో ఖ్యాతి లభిస్తుంది. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి.

• మీనం : వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

— మ హే ష్

మా ఊరి సమస్య

(ఈక్రింది 'మా ఊరి సమస్యలు'ఎంపిక వారందరికీ ఒక నెలరోజుల పాటు 'ఆంధ్రపత్రిక, సంపుతామ. శికర్యాన్నిబట్టి విజయవాడ, హైదరాబాదు ఎడిషన్లలో ఏదో ఒకటి పంపగలమని.)

పెద్దయమ్మనురు కొరత

మా ఊరికి కరెంటు వచ్చి 5 సంవత్సరాలయింది కాని వీధి దీపాలకి బల్బులు వెయ్యక పోవటం వలన వెలగటం లేదు.

ఎ. నారాయణరెడ్డి, ఎ, లక్ష్మీరెడ్డి కుమారుడు, పెద్దయమ్మనురు, కోయిలకుంట్ల తాలూకా, (కర్నూలు),

రేవల్లి సమస్య

మా జిల్లాలో 53 శాతం గ్రామాలకి కరెంటు శీఘ్రమంటారు. మాకు లేదు.

డి. నరసిహారావు, రేవల్లి, పగర కర్నూలు తాలూకా, (మ. వ.)

కృష్ణాపురం కొరత

మా గ్రామంలో వైద్యశాలలు లేవు.

కె. రాధాకృష్ణ, కృష్ణాపురం, వయా: వీరంకి లాకు, (కృష్ణా).

చిత్రవిచిత్రం

శారద, ప్రభాకర్‌ల వివాహం

ప్రముఖ చలనచిత్ర నిర్మాత, దర్శకుడు అయిన ఎం. మల్లిఖార్జునరావుగారి తృతీయ

పుత్రిక చి. సౌ. శారదకు, శ్రీ సాయిదేని నరసింహారావు పుత్రుడు చి. ఎస్. ప్రభాకర్‌కు [బి.ఎస్‌సి [ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్] ఫిబ్రవరి 10వ తేదీ తిరుచానూర్‌లో కల్యాణం జరిగింది. ఈ జంటకు వివాహానంతరం అవ్వలు, ఆత్మీయులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

మల్లిఖార్జునరావు కొత్తచిత్రం

కృష్ణ హీరోగా నవచిత్ర ఇంటర్నేషనల్ బ్యానరుపై త్వరలో ఒక రంగుల చిత్రాన్ని నిర్మించే సన్నాహాలు పూర్తి చేస్తున్నారు. నిర్మాత, దర్శకుడు ఎం. మల్లిఖార్జునరావు బహుశా ఏప్రిల్ ఆ ప్రాంతం నుంచి షూటింగ్ జరపదలచినట్టు మల్లిఖార్జునరావు చెప్పారు.

— శ్రీనివాస్.

పెన్సిల్ పోజు...

'మా అబ్బాయికి వలలిచ్చి చంపడమంటే మహా సరదా !'

గంటల పంచాంగం

శ్రీ పింగళి నామ సం. చైత్ర శు. విదియ

1977వ సం. మార్చి 21 సోమవారం సౌమ: శు. విదియ: రా. 2.56, తెల్లవారి రా. 11.45 వర్జ్యం: ఉ 10.39 మొదలు 12.24 వరకు.

1977వ సం. మార్చి 22 మంగళవారం మంగ. శు. తదియ: తె. 5-04, అశ్విని: రా. 2.21, వర్జ్యం: రా. 9.55 మొదలు 11.41 వరకు.

ఇరాక్‌కు ఆంధ్రనుంచి చింతపండు ఎగుమతి

విశాఖపట్నం, మార్చి 20 : ఇరాక్‌కు చింతపండు ఎగుమతిచేసే అర్హతను ఆంధ్రప్రదేశ్ గిరిజన కార్పొరేషన్‌కు అభించింది. ఈ సంవత్సరం కూడా మధ్య కాలానికి 15 టన్నుల చింతపండు ఎగుమతిచేయగలని భావిస్తున్నారు.

ఈ ఎగుమతివల్ల 40 లక్షల విదేశీ సారాలు లభ్యతగలదు. మొట్టమొదట వేయి టన్నుల ఎగుమతి చేస్తారు. మిగిలిన అవసరాలను టన్నుల వారీ ఎగుమతి చేస్తారు

గిరిజన సంవత్సరం కార్పొరేషన్‌వారు ఇరాక్‌కు సూరాలుల్లు ఎగుమతి చేశారు

గిరిజనులనుంచి ఖరీదుచేసిన చింతపండును బాగుచేయడానికి రెండు నెలలుపట్టి పనివారిని నియమించారు

—:o:—

టీచర్ల పనిగంటల తగ్గింపు అమలులో జాప్యంపైవిమర్శ

విజయవాడ, మార్చి 20 : సమీపేడు దినాలు, గంటల హెచ్చింపు, విద్యాలయాల్లో ఉపాధ్యాయులు— విద్యార్థుల నిష్పత్తి హెచ్చింపులకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే రద్దుచేయవలసిందిగా శాసనమండలి సభ్యులు ఆంధ్రప్రదేశ్ జూనియర్ కాలేజి లెక్చరర్ల సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. జె. మాణిక్యరావు ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఆ ఉత్తర్వులవల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక శ్రమకు లోనవుతున్నారని అయన తెలిపారు.

కిందటి నెలలో తాము ముఖ్యమంత్రిని అడుగుకున్నామని, ఆ ఉత్తర్వులను రద్దు చేయవలసిందిగా విద్యాశాఖ కార్యదర్శికి ఆదేశాలిచ్చామని తమకు ముఖ్యమంత్రి చెప్పారని, వాటి అమలులో జాప్యం వివారాన్ని కలిగిస్తుందని శ్రీ మాణిక్యరావు అన్నారు.

పసవ వేదనతో ఓటు

భోపాల్, మధ్యప్రదేశ్, మార్చి 20: స్థానిక వజనినిపాల్ ప్రసూతి కేంద్రంలో ప్రసవవేదన అనుభవిస్తున్న ఒక స్త్రీ ఓటు వేస్తానని పట్టుపట్టటంతో ఆమెను పోలింగుబూత్‌కు తీసుకు వెళ్ళారు.

ఓటువేసి, వెంటనే అస్వస్థతకి వచ్చి కొద్ది నిమిషాల అనంతరం ఆమె ఒక కుమారుణ్ణి ప్రసవించింది. తల్లీ, శిశువులు కుశలంగా వున్నారు.

బాలట్ పెట్టెల టక్కు బోల్తా: 25 మందికి గాయాలు

బారెల్లీ, మార్చి 18 : కావల్ ప్రాంతం నుంచి, బారెల్లీకి వ్యాన్‌లో వెళ్తున్న లోక్ సభ ఎన్నికల బాలట్ పెట్టెలు లోకి పడుతున్న ట్రక్కు, బరేల్లీ నైనిటాల్ రోడ్డుపై బీల్వా సమీపంలో బుధవారం రాత్రి బసచెట్టుకు గుద్దుకోవటం జరిగిన ప్రమాదంలో (ట్రక్కులోవున్న సుమారు 45మంది పోలింగు సిబ్బందిలో 25 మంది గాయపడ్డారనీ, వారిలో అర్హులు క్రమంగా నలుగురనీ, నేడిక్కడకు అత్యవసరంగా అందిన వార్త వల్ల తెలియ వచ్చింది.

రావత్ ప్రాంతంలో బారెల్లీ లోక్‌సభా న

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లి.

(రాష్ట్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)

R.C. 4144/S3/77 dated : 17.3.77.

నిబంధనలుండి ఈ క్రింద తెలిపిన వివిధ ప్రదేశములకు ఏప్రిల్ 77 నుండి సెప్టెంబరు 77 వరకు అరు నెలల కాలము పని దున్నబడు (ఒక్కొక్క టిన్ను 17 కేజీల నెయ్యి గంపి) కరారా చేయుటకు సీల్డు టెండర్లు కోరుచున్నాము.

1. నోడ్ పూర్ రేస్ కోర్సు — టెండరికి కలిపి ప్రతినెలకు సుమారు ట్రిప్పుల సంఖ్య 7 (ఒక్కొక్కటి 9 టన్నులు)
2. యూసఫ్‌బాబాట్ రేస్ ఇంపోరియం — టెండరికి కలిపి ప్రతి నెలకు సుమారు 4 ట్రిప్పులు (ఒక్కొక్కటి 9 టన్నులు)
3. డిస్టిలరీ — ప్రతినెలకు సుమారు రెండు ట్రిప్పులు (ఒక్కొక్కటి 9 టన్నులు)
4. లుప్పుజుపల్లి — ప్రతినెలకు సుమారు రెండు ట్రిప్పులు (ఒక్కొక్కటి 9 టన్నులు)

టెండరు ఫారములను జనరల్ మేనేజరు వారి కార్యాలయం, మిర్చి (ప్రెస్ట్) ఫ్యాక్టరీ, విజయవాడలోకి పెట్టు 18 రు. 10—40 పైసలు చెల్లించి 28—3—77 న. 1 గంట వరకు పొందవచ్చును. సీల్డు టెండర్లను అదే రోజు సా. 3 గంటల వరకు స్వీకరించి, సా. 4 గంటలకు తెరవబడును. ఏ కారణము కూడకుండా ఏ టెండరు నైనను అంగీకరించుటకు లేక నిరాకరించుటకు ఈ క్రింది సంతకపుదారునికి హక్కు గలదు.

(సం.) జనరల్ మేనేజర్

మేనేజర్, పబ్లికేషన్స్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్.

ఆకర్షణీయమైన టెలిఫోన్ సర్వీసు

హైదరాబాదులోని ఈ రోజున స్థలములకు అత్యవసరమైన టెలిఫోనుసర్వీసు ఇప్పుడు ఇవ్వబడుచున్నది. ప్రతి స్థలములకు ఎదురుగా ఈ సర్వీసుకై డయల్ చేయవలసిన కోడ్ ఇవ్వబడింది. ఈ సర్వీసుకంటు బడుపడు పిలుపులు అర్హతగల వ్యక్తి చేయబడును. సర్వీసప్తక్తి, నిర్వహించిన బిల్లు కాలము మరియు చంద నిర్మాయిదమిన కాలపు పిలుపులు అనుమతింపబడవు.

		డయల్ చేయవలసిన కోడ్
1. మసీదుబండ.	—	533
2. అనంతపూర్	—	2185
3. గుంటూరు	—	178
4. కడప	—	2170
5. నంగారెడ్డి	—	— —
6. అదిలాబాదు	—	— —

నంగారెడ్డి, మరియు అదిలాబాదు ఎక్స్ఛేంజీల విషయంలో చందాదారులు కోరినప్పుడు "అత్యవసరపు టెలి సర్వీసులు" కనెక్షను ఇవ్వబడును.

జనరల్ మేనేజర్, టెలికమ్యూనికేషన్స్, ఆంధ్రసర్కిల్, హైదరాబాదు—500001.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు,

టి. ఎల్. సి. సర్కిల్ : మీట్ కాంపౌండ్; హైదరాబాదు

స్పెసిఫికేషను No. TLCH/Civil/44/76 ప్రకారం "నిజామాబాదు 132 కెవి.ఎస్. వద్ద కంట్రోలు హౌసు నిర్మాణం" పనికి టెండరు అమ్మకపు ఆఖరు తేది 18—4—77న తేది సాయంత్రం 5—00 గంటల వరకు పొడిగింపబడినది. టెండర్లు 21—4—77న తేది సాయంత్రం 3—00 గంటల వరకు అందుకొనబడి, అదేరోజు సాయంత్రం 4—00 గంటలకు లేక ఆ తదుపరి తెరువబడును. టెండరు స్పెసిఫికేషను, స్వరూపము ఈ కార్యాలయము నుండి పొందగోరినచో దాని ఖరీదు రు. 17లో (పదిహేడు రూపాయలు—మాత్రం) టెండరు స్పెసిఫికేషను పోస్టు ద్వారా పొంద గోరిన పక్షాన రు. 20 కు "A. P. S. E. Board Current Account No. IV Receipts T. I. C. Circle, Hyderabad" వారి పేర క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించినచో టెండరు స్పెసిఫికేషను పోస్టు ద్వారా పంపబడును.

(గ్రామము: SETTLICON ఫోను: 32017.)

జి. మునుస్వామి నాయుడు, మానేజింగ్ ఇంజనీరు, టి. ఎల్. సి. సర్కిల్, హైదరాబాదు—4.

ఫోను: 287764

మధ్యప్రదేశ్ ప్రభుత్వము – డైరెక్టరేట్ ఆఫ్

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీస్

(హోలీ పండుగ నూబర్ బంపర్ (డా)

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీస్ యొక్క (90వ డ్రా)కు సంబంధించి మార్చి 15, 1977 నాడు ఇండోర్‌నందు జరిగిన డ్రా ఫలితములు.

మొదటి బహుమతి (1) అన్ని సీరీస్‌లకు కలిపి రు. 12,00,000

G 146012

కన్సోలేషన్ బహుమతులు—6— రు. 500 ఒక్కొక్కటి ఎస్ 146012 జి 146011 జి 146013 హెచ్ 146012 ఐ 146012 జె 146012.

రెండవ బహుమతి —1 అన్ని సీరీస్‌లకు కలిపి —రు. 1,00,000 హెచ్ 5535816

మూడవబహుమతి—5 ప్రతి సీరీస్‌లో ఒకటి— రు. 30,000 ఒక్కొక్కటి.
ఎస్ 441762 జి 203350 హెచ్ 142246 ఐ 273400 జె 30192

నాల్గవబహుమతి—5 ప్రతి సీరీస్‌లో ఒకటి— రు. 10,000 ఒక్కొక్కటి.
ఎస్ 598397 జి 117805 హెచ్ 477109 ఐ 340675 జె 617139

ఐదవ బహుమతి—5 ప్రతి సీరీస్‌లో ఒకటి— రు. 5,000 ఒక్కొక్కటి.
ఎస్ 567355 జి 158287 హెచ్ 147672 ఐ 192571 జె 600196

లక్కీ బహుమతి – ఒక్కొక్కటి రు. 10వ 4000 బహుమతులు—ఈ క్రింది నివరి రెండు డిజిట్లుతో గలవి. ఎస్ 89 జి 08 హెచ్ 22 ఐ 51 జె 14

రోజువారీ డ్రా ఫలితములు

మొదటి బహుమతి— 1 రు. 5,000 ఒక్కొక్కటి
రెండవ బహుమతి 5— ప్రతి సీరీస్‌లోఒకటి రు. 1,000 ఒక్కొక్కటి

11 3—77 జి 610242 ఎస్ 283858 జి 160523 హెచ్ 489070 ఐ 288663 జె 305345
12—3—77 జి 616099 ఎస్ 540898 జి 266176 హెచ్ 372405 ఐ 145858 జె 676477
13—3—77 జి 393406 ఎస్ 236830 జి 269947 ఈ 190584 ఐ 100584 జె 613169

3 డిజిట్ డ్రా ఫలితములు మరియు మిగిలిన నివరి డ్రాల నివరితములు లాటరీ టికెట్ వెనుక ఇవ్వబడును.

ఫలితాలు ప్రభుత్వ గజెట్‌నందు ప్రచురింపబడిన ఫలితములు డ్రా యొక్క అసలు ప్రకారంగా ఉండవలెను.

(స) ఏ. వి. కపీశ్వర్,
డైరెక్టర్, ఎం. . స్టేట్ లాటరీస్.

తదుపరి డ్రాలో అకర్షణీయమైన బహుమతులు గలవు

మొదటి బహుమతి రు. 1,10,000. మొదటి మిడ్ డ్రా యొక్క మొదటి బహుమతి రు. 20,000. రెండవ మిడ్ డ్రా మొదటి బహుమతి రు. 10,000

మిడ్ డ్రాలు తేది 17 & 27 ఏప్రిల్ 1977 జరుగును.

ప్రధాన డ్రా, 7 మే 1977

ఇవి వేరొక అకర్షణీయమైన బహుమతులు—
బహుమతి గెలుచుటకు మీ కొక అవకాశం గలదు.

asian

కాలగాన్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

బిటన్‌లో సార్వత్రిక ఎన్నికలు జరిగే అవకాశం

లండన్, మార్చి 20 : బ్రిటన్‌లో వ్యాపారాలు లేబర్ ప్రభుత్వంపై కన్జర్వేటివ్ సోల్డ్‌పాలు లేవనెత్తిన అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించుటంలో, సార్వత్రిక ఎన్నికలు జరుపబడే అవకాశం మార్చుకుగా మిగిలి గోచరించింది. ఇటీవల ప్రభుత్వ వ్యయంపై చర్చ జరుగుచు మీటరు జరిగిన ఓటింగ్ సందర్భంలో, లేబర్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనకుండా దూరంగా ఉండటంలో ప్రభుత్వానికి భంగపాటం కిట్టుటంలో లాగా ఆశించిన మద్దతు నివ్వలేదని. సభను వాయిదావేయాలని ప్రభుత్వం పెట్టిన తీర్మానం 293 ఓట్లు ప్రతిపాదనలా పడ్డి, ఒక్క ఓటు ఆధిక్యంగా రాజీపడవలసి వచ్చింది.

ప్రతిపక్ష నాయకులు శ్రీమతి మార్గరెట్ థాచర్, లేబర్ ఎం. పి. లను "పిరికిపందలు" అని పిల్చి గేలిచేశారు. మిగిలిన కన్జర్వేటివ్ సభ్యులు, "నిష్క్రమించండి, నిష్క్రమించండి" అని శ్రీ కాలగాన్‌ను అయన సహచరులను ఘరావాలంటూ పెట్టారు.

సభలో విశ్వాసం పుట్టుట్ల బుజువు చేసుకోవటానికి విశ్వాస తీర్మానం పెట్టండి అని ప్రధానమంత్రిని, ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి థాచర్ అడిగారు. మీకు బుద్ధి లయితే మీరే అవిశ్వాస తీర్మానం చేయమ్మని, బాధ్యతను ప్రధాని అనే స్థితికి నెట్టారు. దానిలో శ్రీమతి థాచర్ అందుకు నిర్ణయించడం వారి పిర్టీ అవిశ్వాస తీర్మానం తీసుకొనినాడటం జరిగింది. ఈ తీర్మానంపై బుధవారంనాడు జరుగవలసిన ఓటింగులో లేబర్ ప్రభుత్వం ఓడి ప్రమాదం వుందని రాజకీయ పర్యాలవారి విశ్వాసం.

కాలగాన్ ప్రభుత్వం స్కాట్‌లండ్‌కు, వేల్స్‌కు, పరిమిత స్వయాధికారతనుచేసే బిల్లు విషయమై వ్యవహరించుటలోనూ అనుమానం వీస్తుంది "సమస్యలన్నీ" ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వున్నాయి.

—:o:—

గ్రామీణ పాంతాల్లో అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం: ప్రధాని

సాలిమ్‌పూర్, మార్చి 20: గ్రామీణ ప్రాంతాల్లో పేదరికాన్ని తొలగించి, అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించటమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ముస్తాబుక్కడఅన్నారు.

పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ ప్రతిపక్షాలు తమ అబద్ధ ప్రచారం ద్వారా ప్రభుత్వాన్ని బదిహిసరకరణ, విద్యార్థులను, శ్రామికులను, సైనికులను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించారని ఆమె విమర్శించారు.

ప్రతిపక్షాలు పదతులను మిరరీతంగా వ్యాప్తిచేశాయని, వాటిల్లో అసు ఈ దేశాన్ని నడప వెడతామన్నది తుచ్ఛ అబద్ధమని ఆమె స్పష్టీకరించారు.

దేశ పురోభివృద్ధికోసం నిరంతరం శ్రమించే కాంగ్రెసుపార్టీకి చేయూత నివ్వవలసిందిగా ప్రజలకు శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు.

స్వర్గీయ అహ్మద్ స్మారక తపాలా బిళ్ళ

మాడిల్లి, మార్చి 20: మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ గౌరవార్థం తంతి తపాలాశాఖ ఒక ప్రత్యేక తపాలాబిళ్ళను మార్చి 22 న విడుదల చేస్తున్నది.

ఆ బిళ్ళమీద విమాన రంగులతో శ్రీ అహ్మద్ చిత్రం ఉంటుంది.

ఎన్నిక చేయబడిన పార్లమెంటులో 15 సైనిక పర్యటకే కన్నును, 50 సైనిక పబ్లిసిటీ పోల్డర్లను విక్రయిస్తారు.

నాల్గవతరగతి సిబ్బంది రిక్రూట్‌మెంట్

హైదరాబాదు, మార్చి 20: ఈ నెల 27న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సంబంధించి షెడ్యూలు కులాలు, జాతులకు ఎస్. ఎస్. ఎల్. సి. స్థాయిలో సరాసరి నియామకానికి ప్రత్యేక అర్హత పరీక్ష (గ్రూపు 4 సర్వీసులకు) జరుగుతుంది. ప్రవేశ పత్రాలు ఆయా అభ్యర్థులకు పరీక్షకు లేదో వారంరోజులు ముందుగా పంపబడతాయి.

అతిముఖ్యులకోసం బోయింగులు

భారతదేశంలో వి. ఐ. పి.లు లేక అతి ముఖ్యులు ప్రయాణం చేసేందుకు విమాన దళంవారు ఒక ప్రత్యేకమయిన స్క్వాడ్రన్‌ని ఏర్పరుస్తున్నారు. ఇందులో ఏడు బోయింగ్ విమానాలు ఉన్నాయి. ఇవి చాలటం లేదని విమానదళంవారు ప్రభుత్వానికి చెప్పారట.

అందుచేత ప్రభుత్వంవారు రెండు బోయింగ్–737 విమానాలని కొంటున్నారు ఒక్కొక్కదాని వెల రు. 7 కోట్ల పైన ఉంటుంది.

అంతేకాక అతి ప్రముఖులు ప్రయాణం చేస్తారు. కనుక ఒక్కొక్క విమానంలోనూ ఒక హనీమూను సహవేశం గది ప్రత్యేక సహవాసం గది ఉంటాయి. అధికారుల కోసం రెండు చిన్న గదులు ఉంటాయి. రెండువిమానాలకి కలిపి ఈ సౌకర్యాలు ఖర్చు రు. 6 కోట్లు అంటారు.

గత కొన్ని నెలలో బోయింగ్ విమానాల కంపెనీ భారతదేశంలో రు. 130 కోట్ల విలువగల లక్ష్యాలు సంపాదించుకుంది.

(స్టేట్స్‌మెన్ పత్రిక వార్త ఆధారంగా)

మార్చి 23 నుండి బెంగాల్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశం

కలకత్తా, మార్చి 19 : పశ్చిమబెంగాల్ శాసనసభ బడ్జెట్ సమావేశం మార్చి 23వ ప్రారంభమవుతుందని, గవర్నరు శ్రీ ఎ. ఎల్. దయాస్ ప్రసంగిస్తారని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ జ్ఞానసింగ్ సొహన్‌పాల్ నిన్న ఇక్కడ చెప్పారు.

మరుసటి రోజు సమావేశాన్ని స్పీకరు అబ్దుస్సత్తార్ లతీఫ్ అహ్మద్‌కు శ్రద్ధాంజలి ఘటించి సభను వాయిదా వేస్తారు.

మార్చి 25న 1977—78 బడ్జెట్ అంచనాలను రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ గోపాల్‌దాస్‌నాగ్ సభకు సమర్పిస్తారు.

క్రిందటి సమావేశంలో వాయిదాపడిన 8 అర్థికేతర పద్దులు తాలూకు బిల్లులను ప్రస్తుత సమావేశంలో సభ ముందుంచుతారు.

ఆయుధాల ఎగుమతిపై అదుపునకు అమెరికా దృఢసంకల్పం : కార్టర్ వెల్లడి

బ్యూనాస్ఐరిస్, మార్చి 20: మామూలుగా నాలుగు రోజులు పర్యటనకు వచ్చిన అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ఆయుధ సామగ్రి ఎగుమతులను అదుపు చేయడానికి తమ ప్రభుత్వం చాలా గట్టి చర్యలు తీసుకుంటుందని అమెరికా అధ్యక్షులు శ్రీజిమ్మీ కార్టర్ నూచించారు.

అంతర్జాతీయ అర్థిక రంగంలో అమెరికా అన్ని దేశాలకు ఇరోధిక సౌకర్యాన్ని సమకూర్చగల విస్తృత్త ఆర్థిక వ్యవస్థను రూపొందించే క్రమంలో పాల్గొనగలదని చెప్పారు.

హిందూమహా సముద్ర ప్రాంతంలో సైనికరంగ పరిస్థితి నిగ్రహం ప్రదర్శించడంపై రష్యాలో విస్తృతం కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తుందని కూడా శ్రీ కార్టర్ పునరుద్ఘాటించారు.

సమితి కార్యాలయం వద్ద శ్రీ కార్టర్ గురువారం నాడు రెండు గంటల సేపు గడిపారు. జనవరి 20 తేదీన అధ్యక్ష పదవి స్వీకరించాక తొలిసారిగా ఆయన ఐక్యరాజ్య సమితిని సందర్శించారు. 147 దేశాల రాయబారులు, శాశ్వత పరిశీలకులు పాల్గొన్న సమావేశంలో ఆయన ప్రసంగించారు. సర్వప్రతినిధి సభ సమావేశాలు జరిగే హాలులో ఈ సమావేశం జరిగింది. పాలస్తీనా విమోచన సంస్థ పరిశీలకులు కూడా ఇందులో పాల్గొన్నారు.

ఆయన సమస్యలు, వ్యవహారాలు ప్రస్తావిస్తూ శ్రీ కార్టర్ ఇలా అన్నారు:

"ఆమెరికా మరో ప్రపంచమంతటా మానవ విలువలను పరిరక్షించడానికి నా ప్రభుత్వం కట్టుబడి వున్నది. అమెరికాలో మానవ హక్కుల విషయంలో కొనసాగిన్న కొన్ని లోపం ఉన్నమాటు వాస్తవమైనా వున్నది".

"సర్వమానవ దేశాలలో ప్రధానమయిన మానవ అవసరాలను తీర్చడానికి ప్రతిపాదనలు చేస్తుంది. ఆ దేశాలలో ఉత్పాదన పెంపుదలకు సహాయపడుతుంది. ముఖ్యంగా రవాణా నిర్వహణ సామర్థ్యం నిత్య ఈ రంగాలలో అభివృద్ధి సాధనకు లోపాలుంటుంది."

"ప్రపంచ వ్యాప్తంగా అర్థిక సహాయ కార్యక్రమాలకు రావాల్సిన ఏడాదిలో 7బిలియన్ డాలర్ల విదేశ సహాయం సమకూర్చ వలసిందిగా కాంగ్రెసును మా ప్రభుత్వం కోరి వున్నది.

"సమితి అభివృద్ధి కార్యక్రమానికి మరిన్ని వనరులు చెల్లించవలసిందిగా మా బుజుబోరు సంస్థలకు ముఖ్యంగా ప్రపంచ బాంకుకు చెందిన అంతర్జాతీయ అభివృద్ధి అసోసియేషన్‌కు ఇచ్చి వున్న హామీలను పూర్తిగా నెరవేరవలసిందిగానాంగ్రెసును కోరుతున్నాను".

ఆయుధ పోటీల నందర్భంగా శ్రీ కార్టర్ హిందూమహాసముద్రం గురించి ప్రస్తావించారు. హిందూమహాసముద్ర ప్రాంతంలో సైనిక దళాలని విస్తరించ జేసి ఆధిపత్య పోటీని నివారించ వలసిన అవసరం గురించి మాస్కోతో జరిపే చర్చలతో అమెరికా ప్రభుత్వం నొక్కి చెప్పగలదని కార్టర్ ప్రసంగానికి అమెరికా ప్రజాప్రతినిధులు అర్థం చేసుకున్నారు.

అయితే ఆసియా ఆ ప్రాంతంలో అలాంటి సైనిక ఉనికి పూర్తిగా తప్పించవచ్చని కూడా ఆ చర్చలలో సూచించగల అవకాశమున్నట్లు వ్యాఖ్యానిస్తున్నారు. సైగా అక్కడకు ఆధునిక అయుధాలు సమకూరుతాయని తగ్గించే ప్రయత్నాలు జరుగుతాయని వారి భావం.

అఫ్గనిస్తాన్‌లో సివిలియన్ ప్రభుత్వం

ఇస్లామాబాద్, మార్చి 20: అఫ్గనిస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ దాఉద్, మూడు సంవత్సరాల తొమ్మిది మాసాలుగా తమ దేశంలో కొనసాగుతున్న సైనిక పాలనను అంతమొందించి కాబూల్‌లో కొత్తగా సివిలియన్ ప్రభుత్వాన్ని ఏర్పరచినట్లు దేవుత్వర్గాలవారు నిన్న ఇక్కడ చెప్పారు.

గత నెలలో ఆమోదించబడిన నూతన రాజ్యాంగానికి అనుగుణంగా 17 మంది సభ్యులతో కూడిన మంత్రివర్గాన్నిఏర్పాటు చేస్తూ అధ్యక్షుడు శ్రీ దాఉద్ మొన్న ఒక ఉత్తర్వు జారీ చేశారు.

సాయుధ బలాల మద్దతును నిల్పుకొనేందుకే కాబట్టు. శ్రీ దాఉద్ పదాతి దళం ప్రధానాధికారి జనరల్ ఘులామ్ హైదర్ రసూలీని రక్షణ మంత్రిగా నియమించారు. మొనటి మంత్రివర్గంలో ఈ శాఖకు అధ్యక్షుడు స్వయంగా నిర్వహించేవారు.

జనరల్ రసూల్ పదాతిదళం ప్రధానాధికారిగా కొనసాగుతారో లేదో స్పష్టంగా తెలియలేదు.

—:o:—

మార్చి 26న పాకిస్తాన్ కొత్త పార్లమెంటు సమావేశం

న్యూఢిల్లి, మార్చి 20 : మార్చి 26న పాకిస్తాన్ జాతీయ జాతీయ సభ సమావేశమవుతుందని పాక్ రేడియో ప్రకటించింది.

పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీలో 200 సాధారణ సీట్లు ఉన్నాయి. 16 సీట్లు స్త్రీలకు, మైనారిటీ వర్గాలకు ప్రత్యేకించబడ్డాయి.

—:o:—

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏప్రిల్ 1-న కృష్ణస్వామి పదవీ స్వీకారం

హైదరాబాద్ మార్చి 20 : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ భగవాన్దాస్ మార్చి 31 నుంచి పదవీ విరమణ చేస్తున్నారు. శ్రీ ఎ. కృష్ణస్వామి ఏప్రిల్ 1 నుంచి ప్రధాన కార్యదర్శిగా పదవీ స్వీకారం చేస్తారు.

—:o:—

నెలాఖరున భారత్‌కు నేపాల్ రాజు రాక

ఖట్మండు, మార్చి 20: ఈ నెల చివరి వారంలో నేపాల్ రాజు శ్రీ వీరేంద్ర భారత పర్యటనకు అనధికారికంగా రానున్నారని ఒక అధికార ప్రకటన వెలువడింది.

ఇక్కడ ఉండే వారం రోజులలో ఆయన మత, వేదాంత, సంస్కృతికి సంబంధించిన ప్రపంచ సమ్మేళనానికి ప్రారంభోత్సవం చేస్తారని ఆ ప్రకటనలో ఉంది.

ఆయన వెంట రాజ్య వ్యవహార, విదేశాంగ మంత్రి కృష్ణన్ రాజ్ ఉంటారు.

ఆర్. ఎస్. ఎస్. ను సమర్థించే జయప్రకాశ్ వైఖరి: కేంద్ర విద్యా మంత్రి విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 20: లోగడ చేసిన దుష్కార్యాలను మర్చిపోయి ఆర్ ఎస్ ఎస్ ముఖ్యులు సంస్థలను శ్రీ జయప్రకాశ్‌నారాయన్, తదితర జనతాపార్టీ నాయకులు సమర్థించడం పట్ల కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ హుమాయున్ కబీర్ ఆశ్చర్యాన్ని వెల్లడించారు

పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ఎమర్జన్సీకి పూర్వం ఆర్ ఎస్ ఎస్ ముఖ్యులు సంస్థలు విద్యా సంస్థల్లో అరాచకత సృష్టించారని ఆయన అన్నారు 75 లక్షోజరులతో జరిగిన డైనామిక్ సమావేశంలో అటువంటి సంస్థలపై తీసుకున్న కఠిన చర్యలవలన విద్యారంగంసామాజిక పరిస్థితి కాగలిగిందని గుర్తించినట్లు ఆయన తెలిపారు అటువంటిఆర్ ఎస్ ఎస్‌ను ప్రతిపక్షాల నాయకులు సమర్థించడం పట్ల ఆయన దిగ్భ్రాంతిని వెల్లడించారు

జనసంఘం, ఆర్ ఎస్. ఎస్.లను తీవ్రంగా విమర్శించే శ్రీ చంద్రశేఖర్ వంటివారు ఇప్పుడు ఆ పార్టీలకు మద్దతు ప్రకటించడంపట్ల ఎ.బి.వి.పి. ఒక ప్రకటనద్వారా ఆశ్చర్యాన్ని వెల్లడించింది.

ఓట్ల లెక్కింపు: జనతాపార్టీ సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 20: ఓట్లు లెక్కించే సమయంలో, అభ్యర్థులకు చెందిన ఏజంట్ల సమక్షంలోనే బ్యాలట్ పెట్టెలను తెరవాలని జనతాపార్టీ కేంద్ర ఎన్నికలసంఘానికి విజ్ఞప్తి చేసింది.

ఎన్నికల ఏజంట్ల సమక్షంలోనే బ్యాలట్ పత్రాలను కలిపి ఒక చోట పోగుచేయాలని బ్యాలట్ పత్రాలను కలపే డబ్బాలు ఖాళీ డబ్బాలో కాదో మొదటగానే ఏజంట్లకు చూపాలని తాము కోరినట్లు జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ నేడిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో చెప్పారు

కీలకమైన నియోజక వర్గాలకు ఎన్నికల సంఘం పంపాలని, పరిశీలకులుగాని లేదా పరిశీలకుల సమక్షంలో రిటర్నింగ్ అధికారులుగాని ఎన్నికల ఫలితాలను ప్రకటించేటట్లు ఆదేశాలు పంపవలసిందని కూడా తమ పార్టీ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

హర్యానాలోని మహేంద్రగఢ్ నియోజక వర్గానికి తప్పకుండా పరిశీలకుని పంపాలని ఎన్నికల సంఘానికి తమ పార్టీ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ఆ నియోజక వర్గంలో చాలా చోట్ల దస్తర్కార్యాలు, దాడులు జరిగాయి.

ఎన్నికల సంఘం నుంచి సమాధానాలు వస్తాయా లని విలేకరులు ప్రశ్నించగా, ఇంకా చర్చలు జరుగుతూనే వున్నవని సురేంద్ర మోహన్ చెప్పారు.

చైనాలో అనావృష్టి: గోధుమపంట దెబ్బతినే ప్రమాదం

టోక్యో, మార్చి 20 : చైనాలో గోధుమ ఉత్పత్తి చేసే ప్రాంతాల్లో తీవ్రమైన అనావృష్టి ఏర్పడింది. ఈ పరిస్థితి వల్ల బాగా నష్టం అయే ప్రమాదం ఏర్పడింది అని హిసిన్‌హువా వార్తాసంస్థ తెలియజేసింది.

ఇమ్యాంబిల్లా యుత్సాందు పోలింగ్‌స్టేషన్‌లో ఓటు వేయనున్న పనితలు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

"గృహకల్ప", ఎం. జె. రోడ్, హైదరాబాద్-500001

శ్రీ సి. ఆర్ కృష్ణస్వామి రావుసాహెబ్ బి. ఎ. ఎస్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అధ్యక్షులు, సంగళవారం, 15, మార్చి 1977 నాడు ఉ. 11 గం.లకు హైదరాబాద్‌లో ఇచ్చిన ఉపన్యాసం వాంగ్ మూలం.

ఈ కార్పొరేషన్ యొక్క మొదటి వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యవధి పూర్తయినందుకు చెయుచున్నందుకు నాకు సంతోషంగా ఉంది.

10—10—1975 నుండి 31—3—1976 కాలానికి సంబంధించిన డైరెక్టర్స్ రిపోర్ట్, స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంట్స్ ఇంతకు మీకు ముందే నుండి విడిగా ఇవ్వబడినారు. మీ సమ్మతితో అవి చదివినట్లే భావిస్తున్నాను.

ఉపోద్ఘాతం

దేశం మార్చు అనే సమాత్మర అత్యంతరోగాలు, సాంఘికాభివృద్ధిలోనూ మునిగి ఉంది. మరోవైపున అక్షరాస్యత శాతం తక్కువ కనుక సినిమా చిత్ర ప్రేక్షక బహుసంఖ్య మీద ఎంతో ప్రభావం కలిగి ఉంది. ప్రజాబాహుళ్య ప్రచార సాధనంగా సినిమాకి పృథనాత్మక మయిన మోదం కలిగించే శక్తిలో దాటు ఇతర ప్రజాబాహుళ్య సాధనానికి లేని నిత్య శక్తి ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా ఎక్కువ సినిమా హాలులు, వాణ్యత కలచిత్రాలు, చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గుర్తించి దీనికి తగినఅవకాశమైన సదుపాయాలు ఏర్పరచవలసి ఉంది. ప్రభుత్వం దీనికోసం నేరుగా ఒక కార్పొరేషన్‌ని నెలకొల్పటానికి ఈ పనికి కావలసిన వివరాలని తయారు చెయ్యటానికి ఒక స్పెషల్ ఆఫీసర్ నియామకానికి తగిన నిర్ణయం తీసుకుంది. యథావిధిగా 10—10—1975 నాడు ఈ కార్పొరేషన్ ఒక కోటి రూపాయల అథరైజుడు షేర్ కాపిటల్ తో మూల ధనంతో నెలకొంది. స్టూడియోల నిర్మాణం మిత్రరన, గ్రామప్రాంతాలలో, పూర్తిగా నగరాలు దాని చుట్టుపక్కలలో సినిమా హాలుల నిర్మాణం, జిల్లా కేంద్రాలలో ఇతర ముఖ్య నగరాలలో ఆడిటోరియంల నిర్మాణం— వీటికి అప్పులు ఇచ్చి సహకారం ప్రభుత్వం ఆమోదించింది.

సమీక్షించబడిన ఈ కాలంలో కార్పొరేషన్ వివిధ పథకాలు, అవసరమయ్యే సిబ్బందికి కావలసిన మొదటి చర్యలని చేపట్టడం మొదలుపెట్టింది.

సినిమా హాలుల కొరత

ప్రతి 20 వేల జనాభాకి ఒక సినిమాహాలు ఉండాలని ఒక అంచనా. ఆంధ్రప్రదేశ్ జనాభా ఇంచుమించు 5 కోట్లు అంటే, 2500 సినిమాహాలులు కావాలి. ప్రస్తుతం 851 పర్మనెంటు హాలులు 565 టూరింగ్ హాలులు మాత్రమే వున్నాయి. ఎన్ని కావాలో వాటితో సగటు ఉన్నారున్న మాట. గత సంవత్సరంలో ప్రజల కొరకని అనుసరించి సినిమా హాలుల నిర్మాణంలో చాలా ప్రగతి సాధించి గతిగామని చెప్పటానికి సంతోషిస్తున్నాను. 41 కేసులకి అథరైజ్ అవ్వబడింది. 60 పరిశీలనలో ఉన్నాయి. అథరైజ్ అయిన మొత్తం రు. 98.76 లక్షలు విడుదలబడింది. ఎంతో చెప్పక చెయుటుంది. గత నాలుగు నెలలో 6 సినిమా హాలులు వ్యాపారం మొదలు పెట్టాయి.

చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి అధో నిర్మాణపు వీక్ష

ఇటీవల దాకా హైదరాబాదులో రెండు స్టూడియోలు ఉంటే ఒకటి మూతపడింది. ప్రభుత్వం వెల్లడించిన అప్పు పథకం క్రింద రెండు కొత్త స్టూడియోలు వెలిసి చురుకుగా పని చేస్తున్నాయి. ఈ రెండింటిలో తయారయిన చిత్రాలు ఆరు దాకా విడుదల కూడా అయ్యాయి. లంజారహిల్స్‌లో కార్పొరేషన్ అప్పులో మరొక స్టూడియో వస్తుంది. అంతేగాక మిగతా రెండు స్టూడియోల పునర్నిర్మాణానికి కావలసిన నిధులు కార్పొరేషన్ ఇస్తోంది.

కలర్ లెబొరేటరీ అవసరం చాలాచాలాంగా ఉంది. అది యదార్థంగా తెలియాలి.

డాక్యుమెంటరీలు

కార్పొరేషన్ రెండూ డాకుమెంటరీలని నిర్మించింది. ఫీచర్ డివిజన్ వద్ద 18 కొన్నది.

భవిష్యత్తుకి ప్రణాళికలు

లిమిటెడ్ ఆఫీసు, డాక్యుమెంటరీ, న్యూస్ రీల్ యూనిట్‌ల భవనం కోసం రు. 30 లక్షలు కేటాయించబడింది. డాక్యుమెంటరీ, న్యూస్‌రీల్ యూనిట్‌ల శాఖ యంత్ర సామగ్రి కోసం మరొక రు. 25 లక్షలు కేటాయించబడింది. ప్రచార విద్య, సమాచార కోసం డాక్యుమెంటరీల తయారీ అవసరం విధిగా గుర్తించబడింది. మొదట 12 డాక్యుమెంటరీల నిర్మాణం కావాలని నిర్ణయించబడింది. ఇవి టూరిజమ్, గతిశీల సంక్షేమం, వ్యవసాయం, ఇరిగేషన్, ఆరోగ్యత్తిచేసే పరిశ్రమ, శక్తిసంక్షేమ చేతి పనులు, విద్యాకాలము అలయవాన్ను, సంతలు — సంతగలు చేసిన పరిశ్రమ వగయిరాలని సంబంధించిన డాక్యుమెంటరీలు తయారవుతాయి.

ము

వ్యవసాయాభివృద్ధికి హెచ్చు నిధులు: ప్రధాని వివరణ

లాగోపాల్, (యు. పి.), మార్చి 20: పంజాబ్ పట్టణాలలో ప్రసిద్ధి పొందిన కాంగ్రెసు ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయించినవి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

పేదిక్కడ ఒక సభలో ఆమె ప్రసంగిస్తూ ఇంకా ఇలా చెప్పారు.

'సమతులంగా పనిని వ్యవసాయానికి దేశం. గ్రామీణ ప్రజల జీవన పరిస్థితులు మెరుగు పడినప్పుడే దేశం పటిష్టంగా వుంటుంది.

ఇరిగేషన్ సౌకర్యాలు విజయవంతం అయిన తరిగాయి. అదే విధంగా విద్యాలయాలు వస్తున్నాయి.

బలమైన కేంద్ర ప్రభుత్వం వుండటం అవసరం. దేశాన్ని శక్తివంతం చేయటం కూడా అవసరమే.

ఏ క్రమం బలమంతంగా అమలు కావాలంటే నేను బాగుపడ్డాను. కాంగ్రెసు పార్టీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం వున్నది. ఏ కార్యక్రమమైనా ప్రజల సహకారంలోనే జరగాలి.

భారీ మిశ్రమాలు అభివృద్ధి చెందడం దేశానికి ప్రయోజనకరం. ఈ రంగాన్ని నిపుణ రియలియాన్నుది బహుశాలాల్ నెహ్రూ విధానమే.

హరియానా, ఇతర ఖనిజాలను కనుక్కోవడంలో బాధ్యత సహకారంపై వున్నది. అలా కాని పక్షంలో అభివృద్ధి కార్యక్రమాల పట్ల వారికి ఆసక్తి వుంటుంది. అనుకున్నవారు తప్పక్కడ పక్షాలు అవలంబించే అవకాశం వుంది.

ఈ నియోజకవర్గంలో జనతా పార్టీ అభ్యర్థులు శ్రీ చరణ్‌సింగ్, సం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రామచంద్రదుబాల్ సుఖాముఖి పోటీలో వున్నారు.

—:o:—

జగదల్‌పూర్‌కు చెందిన ఈ ఆదివాసీమహిళ పీటుహక్కు వినియోగించుకోవటానికి పొలుతాగుతున్న పసిపాపడుస్థితం అడ్డురాలేదు

మధురైలో ఒక మరణంపై వివాదం

మధురై, మార్చి 20: మధురై నియోజక వర్గంలోని యిరువురు అభ్యర్థుల అనుచరుల మధ్య మేలూరులో జరిగిన కొట్లాట సంబంధం గత్రాత్రి ఒకరు మరణించినట్లు ఆరోపించబడింది. తమిళనాడు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి పి. మోహనన్, సి. పి. ఐ నాయకుడు తంగముత్తు, అన్నా డి. ఎం. కె.కి చెందిన మధురై మాజీ మేయరు ఎస్ ముత్తునంయుక్తంగా విడుదలచేసిన ప్రకటనలో ఆ ఆరోపణ చేయబడింది. [నిరు తమిళనాడు] ఎన్నికలకు కూటమికి చెందిన పార్టీలవారు మరో 9 మంది గాయపడ్డట్లు కూడా వారు ఆరోపించారు. అయితే పోస్టుమార్టం నివేదిక ప్రకారం గుండె ఆగిపోయిన మరణం సంభవించిందని పోలీసులు తెలియజేశారు.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షల తీరు: సుప్రీం కోర్టులో వివరణ

న్యూఢిల్లీ, మార్చి 20: అన్ని పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యులు సుప్రీం పదవీ విరమణ లేకపోయినప్పటికీ, అయిదు సంవత్సరాలు రాష్ట్ర సివిల్ సర్వీసులు ఎంపిక అయితే అది అన్యాయంగా ఉరేయటమే అవుతుందా అన్న సమస్య హైకోర్టు, సుప్రీంకోర్టులో దావా రూపంలో సంతరించుకుంది.

పంజాబ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు శ్రీ కె. ఆర్. బన్సాల్ కుమారుడు శ్రీ కె. బి. బన్సాల్ మధ్యంతర పరీక్షలో ఎంపికలయ్యారు. వ్రాత పరీక్షలో శ్రీ బన్సాల్‌తోపాటు తర్వాత శ్రేణి 70 మంది అభ్యర్థులు మధ్యంతర పరీక్షలో ఎంపిక కాలేదు.

దీనిపై హైకోర్టులో దావా వేయబడింది. శ్రీ బన్సాల్ మధ్యంతర పరీక్షలో ఇతర సభ్యులతోపాటు పాల్గొనక పోయినా, తనకుమారుడు మాత్రమే ఎంపిక కావడానికి ఏగతా వారందరూ త్రోసి వేయబడడానికి ఏం.కె.బి పనియాగించే ఆస్కారం ఉంటుందని అందువల్ల శ్రీ బన్సాల్ కుమారుని ఎంపిక చెల్లనంటని హైకోర్టు తీర్పు చెప్పింది.

శ్రీ బన్సాల్ కుమారుడు ఎంపిక కావిమిగతా అభ్యర్థులతోపాటు పరీక్షా పోటీకి మెరిట్ జాబితాలో ఆస్కారం పొందడానికి అర్హుడేనా అని హైకోర్టు ఉత్తర్వు చేసింది.

పంజాబ్ ప్రభుత్వ న్యాయవాది శ్రీ ఎ.పి. సింగ్ బన్సాల్ కుమారుడికి పరీక్ష పరీక్ష నెట్టాలని చెప్పే అధికారం హైకోర్టుకు లేదని ఇది న్యాయ పరిధుల్లోనిది అని వాదించారు.

సుప్రీంకోర్టు ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వును నిలిపివేసింది. పిటిషన్‌ను సవరణకు తీసుకున్నది. ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులు వి. ఆర్. కృష్ణ అయ్యర్, ఎస్. మురార్జీయా, జస్టిస్ చిన్నప్పరెడ్డి ఉన్నారు.

కోలకోడ్, మార్చి 20: పోలింగు తరువాత పరిస్థితి, జనతా పార్టీ గెలిస్తే మంత్రి వర్గ నిర్మాణం గురించి చర్చించటానికి పార్టీ రాష్ట్ర స్థాయిలో సంఘం మార్చి 22 సమావేశమవుతుందని కేరళ జనతా పార్టీ కార్యదర్శి శ్రీ ఎ. రాజగోపాల్ తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నదని ఆయన విమర్శించారు.

అంతర్జాతీయ కబడ్డీ పోటీలు

హైదరాబాదు, మార్చి 20: భారత కబడ్డీ జట్టుల ప్రదర్శనలు ఆయా దేశాలకు అంతర్జాతీయ ప్రాముఖ్యతలిచ్చే పరిస్థితి ఏర్పడింది.

మొట్ట మొదటి అంతర్జాతీయ కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీ మే ఆరువారంలో కరగుతుంది.

పాకిస్తాన్, బంగ్లాదేశ్, బహరాన్, నేపాల్ శ్రీలంక, మలేషియా జట్టులు ఈ పోటీకి పాల్గొంటున్నాయి.

ఎన్నికల కారణం యీ పోటీలు చేపట్టవాయిదా పడ్డాయి.

భారత్ బ్యాడ్మింటెన్ బృందం

న్యూఢిల్లీ, మార్చి 20 మార్చి 26 నుండి ఏప్రిల్ రెండవ తేదీ వరకు జెకింగలో నిర్వహించే కోచింగ్ శిక్షణలో పాల్గొనే కోచింగ్ శిక్షణలో పాల్గొనే మగ్గురు సభ్యులతో కూడిన బృందం బయలుదేరనుంది పంపుతున్నారు.

శ్రీ ఎస్. ఆర్. చడా, శ్రీ పారితవ్‌సింగ్ శ్రీ టి. పి. ఎస్. పూరి యీ బృందంలో సభ్యులు.

వెస్టు ఇండీస్ జట్టుచే 5 వికెట్లకు 278 పరుగులు

జార్జిటౌన్, గయానా, మార్చి 20: పాకిస్తాన్—వెస్టిండీస్ జట్టుల మధ్య జరుగుతున్న నాలుగవ క్రికెట్ టెస్టులోనిన్న రెండవరోజుఆట ముగిసే వేళకు వెస్టిండీస్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు నష్టానికి 278 పరుగులుచేసింది. అంతకు ముందు పాకిస్తాన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 194 పరుగులకే అంతా అవుటు అయారు.

టాస్ గెలుచుకున్న వెస్టిండీస్ యీ టెస్టులో పాకిస్తాన్‌కు బ్యాటింగ్‌మొదటి అవకాశం యిచ్చింది. గార్నర్, క్రాస్ట్‌లు ఏడు వికెట్లు పడ్డారు.

పెద్ద పోలింగ్ కాంగ్రెసుకు అనుకూలం: శుక్లా

రాయ్‌పూర్, మార్చి 20: ఉప్పు అధిక సంఖ్యలో పోలింగ్ జరగడం పై వ్యాఖ్యానిస్తూ ఇది కాంగ్రెసు ముమ్మరంగా పోరు సాధించుకోవగలదనడానికి నిదర్శనమని కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీ వి.సి.శుక్లా అన్నారు

పెద్దగా పోలింగ్ జరిగిందనటానికి అర్థం ఏమన్నారు, పేద ప్రజలు అధికంగా ఓటు చేశారని, వారు ఎప్పుడూ కాంగ్రెసు లక్ష్యాలనే అనుసరిస్తారు అన్నారు.

1971 లో కంటే కూడా పెద్దగా కాంగ్రెసు పార్టీ విజయం సాధించగలదని మధ్యప్రదేశ్‌లో కూడా ఈ విధంగా జరగగలదనటంలో అనుమానం లేదని ఆయన ఇక్కడ పత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు.

పెద్ద పోలింగ్ ప్రశాంతంగా జరగటం, అధిక సంఖ్యలో పోలు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

మార్చి 25 విడుదల ఉదయం ఆటతో
కళాభిమాని వారిశ్రీ
సమర్పణ శివాజీగణేశన్
నటించిన
రాజా కోరిన రోజులు
ఉత్తమ పుష్పాంజలి
సమర్పణ
విజయాపిక్చర్స్
ఈస్ట్‌మన్‌కలర్

స్టేషన్ దగ్గరైనా-
దూరమైనా, మీడియం-
వేవ్‌గాని, షార్ట్‌వేవ్‌గాని సుస్పష్టముగా శుద్ధముగా వినుటకు
కొత్త మీడియంవేవ్ బ్యాండ్
విభజనగలిగిన 3 బ్యాండ్లు
7 ట్రాన్సిస్టర్లు గల
ఎలాస్టిరా
ట్రాన్సిస్టర్
పైలెట్ డీలక్స్
రు 147/-
ఎలాస్టిరా
ట్రాన్సిస్టర్లు మీ సొమ్మును ఆదా చేయును-
KRISHNA

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం: రెడ్‌క్రాస్ సంఘం యోచన

న్యూఢిల్లీ, మార్చి 20: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సదుపాయాన్ని మెరుగైన రీతిగా అందజేసే ఉద్దేశ్యంతో, దేశంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ బాధ్యతను తాము స్వీకరించే అవకాశం గురించి భారతీయ రెడ్‌క్రాస్ సంఘంవారు భారత ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించ సంకల్పించారు.

ఈ విషయం భారతీయ రెడ్‌క్రాస్ సంఘం చైయిర్మెన్ శ్రీ ఎస్. రంగనాథన్ ఇక్కడ తెలియజేశారు.

యిటీవల ఇక్కడ ముగిసిన ప్రపంచ ఆసియా ప్రాంతీయ రెడ్‌క్రాస్ మహాసభలో విశేషాలను గురించి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన ఆ విషయం చెప్పారు.

రెడ్‌క్రాస్ సంఘం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణ బాధ్యత స్వీకరించటం జాగానే ఉంటుంది, అయితే ప్రభుత్వంపై గ్రామాలకు సేవలు ఆధారపడవలసి ఉంటుంది. ఆయా సమస్యల గురించి భారతీయ రెడ్‌క్రాస్ సంఘం, పరిష్కార మార్గాలను రూపొందిస్తున్నదని ఆయన తెలిపారు.

ప్రాంతీయ సమావేశ మార్చి 9న ప్రారంభం అయింది. ఆయా దేశాలలో సంక్షేమ పథకాలు పెద్ద సంఖ్యలో పొరుగు దేశాలు తీరటం జరిగే పరిస్థితులలోని తేడాలు ఆధారంగా వైద్య సదుపాయం అందజేయడం గురించి చర్చించారు. ఆయా దేశాలలో సంక్షేమ పథకాలు ఎలా అమలు అవుతున్నాయి అనే విషయం గురించి ఆయా దేశాల ప్రతినిధులు తెలియజేశారు.

ఈ సమావేశాలు మార్చి 25 తేదీ వరకు జరుగుతాయి. ఆ తరువాత ఆ సమావేశాలు ఢిల్లీలో జరుగుతాయి. ఆ సమావేశాలకు 35 దేశాల ప్రతినిధులు హాజరవుతారు.

జనతా మార్క్సిస్టు డి. ఎం. కె. కలయిక శాశ్వతం: కరుణానిధి

మద్రాసు, మార్చి 20: మధ్యంతర లోక్ సభ ఎన్నికల కోసం కలసిన డి. ఎం. కె. జనతా, మార్క్సిస్టుల కలయిక శాశ్వతంగా ఉంటుందని డి. ఎం. కె. అధ్యక్షులు శ్రీ ఎం. కరుణానిధి మెట్టు ఇక్కడ చెప్పారు.

దక్షిణ మద్రాసులోని సైదాపేటలో మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో బాధలను అనుభవించిన వారంతా ఈ కలయికలో చేరాలని, ప్రపంచంలో ఏ శక్తి గూడా వారిని విడదీయలేదని ఆయన అన్నారు.

65 గ్రామీణ విద్యుద్దీకరణ పథకాల మంజూరు

న్యూఢిల్లీ, మార్చి 20: 16 రాష్ట్రాల్లోని 65 గ్రామీణ విద్యుద్దీకరణ పథకాలు మంజూరు అయ్యాయి. సమారు 4 వేల గ్రామాలలో ప్రారంభించబడే పథకాలకు మొత్తం రు 20.67 కోట్ల ఋణ సహాయం అభించగలదని, గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ ప్రకటించింది.

ఈ పథకాల క్రింద 20 వేల పంపు సెట్లకు, గొట్టపు బావులకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని రెండువేల విద్యుదీకరణ పారిశ్రామికీకరణానికి కూడా విద్యుత్ సౌకర్యం ఏర్పడుతుంది. అదే విధంగా 12 వేల వీధి దీపాలు కూడా ఏర్పడతాయి.

15 చిన్నతరహా వ్యవసాయ పథకాలను గూడా సంస్థ మంజూరు చేసింది.

మేఘాలయ, అస్సాంలకి చెందిన 8 కొత్త విద్యుద్దీకరణ ప్రాజెక్టులను కూడా మంజూరు చేయడం జరిగింది

బనవాసి కేంద్రానికి 93 జెర్సీ పశువులు: ఆస్ట్రేలియా కాన్క

కర్నూలు, మార్చి 20: కర్నూలుజిల్లా బనవాసిలోని పశుగణాభివృద్ధి కేంద్రం కోసం, ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి 93 జెర్సీ పశువులు—91 ఆవులు, పశువులు 2 ఆబోతులు కాన్కగా అందాయని, పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టరు డాక్టర్ డి. సంజీవరెడ్డి, ఇటీవల తెలియచేశారు. మెల్బోర్న్ నుంచి అవి ప్రత్యేక విమానంలో పంపబడినవి. ముంబాయి విమానాశ్రయంలో నాటిని భారత్‌లో ఆస్ట్రేలియా హైకమిషన్ అధికారి డాక్టర్ బి. సి. కాలీ కాన్కగా, పశుగణాభివృద్ధి శాఖ అనుసరి డైరెక్టర్, డాక్టర్ వి. నారాయణరావు, అందుకున్నారు. ప్రక్కలలో బనవాసి క్షేత్రానికి వాటిని అరలించారు. వాటిని కొత్తగా కట్టిన పశువుల కొట్టాలలో వుంచారని, ఆ పశువుల కొట్టాములను, డాక్టర్ కాలీ 10వ తేదీన ప్రారంభోత్సవం చేశారని, డాక్టర్ సంజీవరెడ్డి తెలియచేశారు. ఈ జాతి పశువులు అభివృద్ధి చేయటంద్వారా క్షీర ఉత్పత్తి అభివృద్ధి చేయటం అన్నదే లక్ష్యం అని ఆయన చెప్పారు. కేంద్ర పశుసంవర్ధక శాఖ యీ ప్రాజెక్టులను మూడు కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. బనవాసి క్షేత్రం, పెర్సీ పశువులు చాలా అనుకూలమైన క్షేత్రం అని డాక్టర్ కాలీ పేర్కొన్నారు.

కాంగ్రెస్ హరిజన మాజీ ఎం. ఎల్. ఏ ప్రజాతంత్ర కాంగ్రెసులో చేరిక

అక్కిగుడ్డరు చెందిన మాజీ కాంగ్రెసు ఎం. ఎల్. ఏ, శ్రీ ఆదయరాజు [హరిజన] ఇటీవల ప్రజాతంత్ర కాంగ్రెసులో చేరారు. హరిజన వాయవ్యాగ్రేణి అయిన శ్రీ జగజీవనరామ్‌పై కాంగ్రెసు వాయకులు చులకనగా విమర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. శ్రీ జగజీవన రామ్‌ని గురించి శ్రీ వి. బి. రాజు ఆయా రామ్, గయారామ్ అని అన్నారనీ, యీ అవమానకరమైన విమర్శయే తమను కాంగ్రెసులో సంబంధాలను తెగతెంపులు చేసుకోటానికి పురికొల్పిందనీ ఆయన అన్నారు. నిన్నటి విదేశాల పర్యటనలో, జనతా పార్టీ అభ్యర్థి శ్రీ నీలం సంజీవరెడ్డిని తాను బలపర్చగలనని ఆయన చెప్పారు.

ఓటు: ముద్రారాక్షస ప్రకటనపై విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 20: జనతాపార్టీని ఓటు చేయవలసిందిగా ఆకాశవాణి [వి.జి. ఆర్.] ఉద్యోగులకు ఆకాశవాణి ఉద్యోగుల జాతీయ ఫెడరేషన్ పేరిట విజ్ఞప్తి చేస్తూ శ్రీ ముద్రారాక్షస పేరిన ప్రకటనను, ఆకాశవాణి ఉద్యోగులకు చెందిన మూడు యూనియన్‌లవారు విమర్శించారు.

1975 నుంచీ ఆకాశవాణిలో శ్రీ రాక్షసకు ఏమీ సంబంధం లేదనీ, అందువల్ల ఆయనకు ఎన్నికల ప్రచారం జరపే అధికారం లేదనీ, మూడు పేర్లు పత్రికా ప్రకటనలో నిన్న ఆకాశవాణి స్టాఫ్ ఆర్టిస్ట్ యూనియన్, వి. ఆర్. సెంట్రల్ ఎంప్లాయీస్ అసోసియేషన్, సాంకేతికగత ఉద్యోగుల యూనియన్ [కేంద్ర శాఖ] ప్రతినిధులు వారు. అంతేగాక, 1975 లోనే, వి.జి.ఆర్. ఉద్యోగులు, అందరూ సభ్యులుగా ఉండటం పరిరక్షించుకున్నారనీ ఫెడరేషన్ అనే పేరుతో సంఘం అనేది ఇక లేదనీ పైమూడు సంఘాలవారు తెలిపారు.

అల్లి తరగతుల నేపథ్యంలో ఉక్కిరిబిక్కిరి చేసిన చిత్రం
ముత్యాలవలలకి
బి.వి.ప్రసాద్

కొత్త సంవత్సరంలో మరెన్నో మంచి చిత్రాలను అందిస్తాం! ఉగాది శుభాకాంక్షలతో.....
మా రాజశ్రీ పిక్చర్స్ (P) LTD.
మార్చి 25 ఉదయం ఆటతో విడుదల!
మెహమూద్ సమర్పించు
పక్కన బడా పయ్యా
నిర్మాత మెహమూద్
దర్శకత్వం కె. రామనాథన్
సంగీతం జె. మనోహరి
రాజశ్రీ పిక్చర్స్ (P) LTD. చిత్రం
DEVI

చూచి 25 ఉదయం ఆటతో విడుదల!
భర్త భార్యను కేవలం తన 'నిత్యావసర వస్తువులా' చూసినా, భార్య భర్తనొక 'భార్యా విధేయుడిగా' వుండాలని ఆశించినా, త్వరలోనే ఎవరో ఒకరు గీత దాటబోతున్నారనే సత్యాన్ని నిరూపించే చిత్రం
ఎ.ఎల్.ఆర్. ప్రొడక్షన్స్
గీత గీతదాటితే
LAKSHMI PUBB
లక్ష్మి పిలింస్

రు 25/- అంతకు మించిన
పన్నులనుకొని
రూ 10,000 లు
పరకు బహుమతులు పొందండి
లక్కీ M/S శిశిర్ లక్కీ M/S శిశిర్ పన్నుసుందరి
విజయవాడ-2
ఈ సదవకాశము 1-11-76 నుండి 16-6-77 వరకు మాత్రమే!
డ్రా తేదీ 30-6-77 లక్ష్మి జనరల్ స్టోర్సువందు, సాయం 7 గంటలకు
మరియు 1977 జనవరి 1, మార్చి 1, మే 1, తేదీలలో
మినీ డ్రాలు బహుమతులు కూడా కలవు!
ఈ గిఫ్టస్కీము తాలూకు సర్వహక్కులు మావిమాత్రమే.

ఏప్రిల్ విడుదల
సాగర చిత్ర
స్నేహం
ఆర్వోకలర్
దర్శకుడు ఓబిలి
నిర్మాత C.H. సీతారామరాజు
మాటలు ఎమ్మెస్ రాజు
కెమెరా ఇషాన్ ఆర్య
సంగీతం K.V. మహాదేవన్
విజయ